| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Prajasakti | Hyderabad | 16/04/2017 |



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్

# రెండున్నర రెట్ల శక్తివంతమైన స్టీల్ బార్స్

## కామధేను ఎన్ఎక్స్‌టి ఆవిష్కరణ

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ఇతర సాధారణ స్టీల్ బార్స్‌తో పోల్చితే తమ సంస్థ 2.5 రెట్లు మెరుగైన, శక్తివంతమైన 'ఇంటర్‌లాక్ స్టీల్ గ్రిపు' ఉత్పాదనను అందుబాటులోకి తెచ్చిందని కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దృఢమైన ఉత్పత్తి నిర్మాణాలకు అదనపు బలం సమకూర్చుతుందన్నారు. ఖచ్చితమైన భౌతిక, రసాయన గుణాలు, అధునిక రిబ్ డిజైన్ నిర్మాణంలో దృఢత్వాన్ని అందిస్తాయన్నారు. ఎత్తు ఎక్కువగా ఉండే భవంతులకు ఈ అధునిక ఇంటర్‌లాక్ స్టీల్ భూకంపాలు సంభవించినప్పుడు ఉత్తమమైన భద్రతను అందిస్తుందన్నారు. సరైన కాంక్రీటు మిశ్రమంతో ఉపయోగించబడితే సక్రమంగా డిజైన్ చేయబడిన స్టీల్ బార్‌కి కోణీయ రిబ్స్ ఉండి స్టీల్, కాంక్రీట్ మధ్య ఇంటర్‌లాక్ శక్తిని పెంచుతుందన్నారు. తమ కంపెనీకి దేశ వ్యాప్తంగా 60పైగా ఫ్రాంచైజీ తయారీ యూనిట్లు ఉన్నాయన్నారు. అదే విధంగా పెయింట్ విభాగంలో 4000 మంది డీలర్లు, స్టీల్ విభాగంలో 4500మంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని తెలిపారు.